# ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లోనూ సేవలు




సీతంపేటలో ఉన్న ఏపీ ఆన్‌లైన్ కేంద్రం

న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

టెలిఫోన్, విద్యుత్తు బిల్లులు కట్టాలన్నా, ఇంకా ఇతరత్రా అనేక పన్నులు చెల్లించాలన్నా చాలా మంది ఈ-సేవా కేంద్రాలనే ఆశ్రయిస్తుంటారు. గంటల తరబడి క్యూ కడుతుంటారు. కానీ ఎ.పి. ఆన్‌లైన్ కేంద్రాలలో కూడా ఇవన్నీ చెల్లించొచ్చన్న విషయం చాలామందికి తెలియదు. మన నగరంలో పదిచోట్ల ఇవి ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం -టాటా కన్సల్టెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇవి నడుస్తుంటాయి. ఈ-సేవ కేంద్రాలలో మనకు ఏయే సేవలు లభ్యమవుతాయో ఇక్కడ కూడా అవన్నీ పొంద వచ్చు. ఖర్చులో కూడా మార్పు ఉండదు.

## ఇవి పొందవచ్చు

విద్యుత్తు బిల్లులు, ట్రాఫిక్ ఇ-చలానా, మొబైల్ ఈజీ రీఛార్జింగ్, ల్యాండ్ ఫోన్ బిల్లుల చెల్లింపు, ఎ.పి.పి.ఎస్. చలానాలు, ఎల్.ఐ.సి. ప్రీమియంలు, ఐసీఐసీఐ ఇన్సూరెన్స్ ప్రీమియంలు, రెవెన్యూ సర్వీసులు, రైల్వే రిజర్వేషన్లు, ఉద్యోగ సమాచార సేవలు తదితరాలన్నీ ఇక్కడ పొందవచ్చు. త్వరలో ఆర్.టి.ఎ., ఆర్టీసీలకు సంబంధించిన సేవలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. వివరాలకు ఏపీ ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.aponline.gov.in లో చూడవచ్చు.

## నగరంలో ఉన్న కేంద్రాలు

నగరంలో సీతంపేట (వినాయగుడి వెనుక లైన్), టి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, మహారాణిపేట, పాత డెయిరీఫాం, దయాళ్‌నగర్, గాజువాక, ఎన్.ఎ.డి. జంక్షన్, మద్రిపాలెం, గోపాలపట్నం, ఎం.వి.పి. కాలనీలలో ఎ.పి. ఆన్‌లైన్ కేంద్రాలున్నాయి.